TIMES OF VARTHA (10-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/10/2024 5:54 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ ఆదివారం, 10 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 96 పేజీలు 08 వెల : 6/-


## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు
# సోనియాకు ఏటీఎంలు



- రాష్ట్రాలను ఏటీఎం చేసుకున్నారు
- వనరులను దోపిడీ చేస్తున్నారు.. మహారాష్ట్రను ఏటీఎం కానివ్వం
- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన ప్రధాని
- మహారాష్ట్రలో మోదీ సుడిగాలి పర్యటన

నాందేడ్ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆ రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేశారు. నాగ్‌పూర్ సమీపంలోని అకోలా, నాందేడ్ సహా పలు నియోజకవర్గాల్లో బీజేపీ నేతృత్వంలోని 'మహాయుతి' కూటమి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలను ఆ పార్టీ నేతలు, ముఖ్యంగా రాజకుటుంబం ఏటీఎంలుగా భావిస్తోందని, రాష్ట్రాల ఆర్థిక మూలాలను దోపిడీ చేస్తోందని దుయ్యబట్టారు. తాము అంబేద్కర్ వారసులమని చెప్పుకొనే కాంగ్రెస్.. రాజ్యాంగ నిర్మాత కోసం ఏం చేసిందో చెప్పాలన్నారు. అకోలా నియోజకవర్గంలో ప్రధాని మాట్లాడుతూ.. "ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందో ఆ రాష్ట్రం ఆ రాజ కుటుంబానికి ఏటీఎం. కానీ, మహారాష్ట్రను మాత్రం వారికి ఏటీఎం కానివ్వబోం" అన్నారు. "అంబేద్కర్ పంచతీర్థాలను మీరెప్పుడైనా సందర్శించి ఉంటే నిరూపించండి" అని కాంగ్రెస్ నేతలకు ప్రధాని సవాల్ విసిరారు. అంబేద్కర్ జన్మస్థలం మౌ, లండన్‌లోని ఆయన నివాసం, నాగ్‌పూర్‌లోని దీక్షా భూమి, ఢిల్లీలోని అంబేద్కర్ మహాపరినిర్వాణ స్థల్, ముంబైలోని చైత్యభూమిలను అంబేద్కర్ పంచతీర్థాలుగా అభివర్ణించారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో హరియాణా ప్రజలు ఐక్యంగా ఉండి

మిగతా 7లో..

## ఏం కోల్పోయారో
# ప్రజలకు తెలిసింది

- మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని ప్రజలు చెబుతున్నారు
- సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణంచేయాలి..
- కూలగొడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు
- రౌడీ పంచాయితీలు మాకూ తెలుసు
- తిట్టడం మొదలెడితే రేపటి వరకు తిడతా
- వచ్చేది 100% బీఆర్ఎస్ ప్రభుత్వమే
- సర్కారుపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"రౌడీ పంచాయితీలు చేయడం మాకూ వచ్చు. తిట్టడం కూడా వచ్చు. ఈరోజు తిట్టడం మొదలు పెడితే.. రేపటి వరకు తిడతా నేను" అని మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రజలు తమకు సేవ చేసే అధికారాన్ని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారని చెబుతూ.. "ప్రభుత్వం ప్రజలను కాపాడాలే తప్ప.. భయపెడతారా?" అంటూ మండిపడ్డారు. శనివారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో ఆయన పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నియోజకవర్గ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా సినీ నిర్మాత పరపాటి శ్రీనివాసరెడ్డి, సినీ ఆర్టిస్ట్ రవితేజ తదితరులు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఈ 11 నెలల్లో ఏం కోల్పోయారో పరజలకు అర్థమైందన్నారు. ప్రజలు కాంగ్రెసకు అధికారమిచ్చింది కూల్చడానికి కాదని, నిర్మించడానికని అన్నారు. ప్రభుత్వం అంటే.. అందరినీ కాపాడుకోవాలని, పిచ్చిపిచ్చిగా మాట్లాడడం కాదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మించాలని హితవుపలికారు. "రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో 100% మనమే అధికారంలోకి రాబోతున్నాం. అందులో ఎలాంటి అనుమానం లేదు. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైంది. ప్రజలు మనపై విశ్వాసంతో ఉన్నారు. మనమంతా కష్టపడి పనిచేయాలి" అని సూచించారు. అధికారంలోకి రాగానే వాడిని లోపలేయాలి.. వీడిని లోపలేయాలని చూడబోమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఎలా మాట్లాడుతున్నారో అంతా స్వయంగా చూస్తున్నారని అన్నారు. ప్రజలు అధికారమిచ్చింది సేవ చేయడానికా? లేనిపోని మాటలతో కాలయాపన చేయడానికా అని కాంగ్రెస్ సర్కారును ప్రశ్నించారు. "గత ఎన్నికల్లో మన మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు 10 శాతమే. కానీ, ఎవరూ అడగకున్నా 90% పనులు చేసి, చూపించాం. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. కార్యకర్తలు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని భరోసా ఇచ్చారు. కాగా, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ బీఆర్ఎస్ నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మూసీని వ్యతిరేకిస్తే



కేసీఆర్‌ను ఖండఖండాలుగా నరికి మూసీలో వేస్తామంటూ వ్యాఖ్యలు చేశారని.. ఇది శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉందని శనివారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిద్దరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రను కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బాల్కసుమన్, దాసోజు శ్రవణ్ తదితరులున్నారు.

మిగతా 7లో..

## కాంగ్రెస్ వైఫల్యాలపై
# కాషాయదళం పోరుబాట

- కాషాయ దళం అసెంబ్లీల వారీగా కాంగ్రెస్ 6 గ్యారెంటీ అమలుపై పోరుబాట
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న సంగెం లో బోటు షికారి...
- రాష్ట్రంలో సమస్యలను గాలికి వదిలి నేడు మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం
- అసెంబ్లీల వారిగా బిజెపి ఉద్యమం
- మూసి పరివాహ ప్రాంతాలలోని రైతుల ఇండ్లలో నిద్ర
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 45 రోజులుఅయినా ప్రభుత్వం ఐదు శాతం ధాన్యాలను కొనుగోలు చేయలేదు
- రైతుల ధాన్యం కొనుగోళ్ల కోసం కేంద్రం నిధులు మంజూరు చేసింది : కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఖరీఫ్ సీజన్ మొదలై 45 రోజులు గడుస్తుంది, ధాన్యం కొనుగోళ్ల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతి పైసా ఖర్చు చేస్తుంది, అయినా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకు రైతులు కళ్ళాలలో పోసిన ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రావటం లేదని కేంద్రమంత్రి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం గౌసుకొండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులతో ఆయన పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పోసిన వరి ధాన్యం కుప్పలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రితో వివరించారు. భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రైతులు ఎదుర్కొంటున్న బాధలను పట్టించుకోవడం లేదని, అధికారులు, మిల్లర్లు తమ ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధరలతో కొనుగోలు చేస్తుందా లేదా అన్న విషయాలపై పట్టించుకోవడంలేదని రైతులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తెచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు కుప్పలుగా పోసిన వరి ధాన్యం నుండి 5 శాతం ధాన్యాలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఈ పరిస్థితి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొని ఉందని ఆయన వివరించారు.రైతుల పండించిన ధాన్యాలను కేంద్ర ప్రభుత్వమే ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని ఆయన వివరించారు. 2014లో కేంద్ర ప్రభుత్వం 24 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాలను కొనుగోలు చేసిందని, అదే 2024లో కేంద్ర ప్రభుత్వం 93 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాలను కొనుగోలు చేసిందని కిషన్ రెడ్డి రైతులకు తెలిపారు. అమలు కాని హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గందరగోళ పరిస్థితులలో ఉంటూ, ఈ నేపథ్యంలో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పర్యటిస్తున్న కేరళ ,ఉత్తర్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ , మహారాష్ట్ర లో జరగబోవు ఎన్నికల ప్రచారం కోసం వెళ్లటం విడ్డూరంగా ఉందని కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఏ ఒక్క హామీని పరిష్కరించడంలో

మిగతా 7లో..

## కాంగ్రెస్ గ్యారెంటీలపై
# మోదీవన్నీ అబద్ధాలే

- రుణమాఫీపై మోదీ ఆరోపణలకు బదులిచ్చా
- దాంతో ఆయన ఎక్స్ పోస్టునే తొలగించారు
- జాతీయ జనగణనలో కులగణన చేర్చాల్సిందే
- డీకే, సుక్కులతో కలిసి ముంబైలో సీఎం రేవంత్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో కాంగ్రెస్ గ్యారెంటీలపైన మహారాష్ట్ర బీజేపీ నేతలు, ప్రధాని నరేంద్ర మోదీ అడ్డగోలుగా అబద్ధాలు చెబుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మహారాష్ట్ర ఎన్నికల్లో చెప్పుకోవడానికి మోదీ మొదలుకుని ఆ రాష్ట్ర బీజేపీ నేతల వరకు ఎవరికీ సక్సెస్ స్టోరీ ఏదీ లేదన్నారు. చెప్పుకోవడానికి ఏమీ లేనప్పుడు ఇతరులపై నిందలు మోపి, గెలిచే ప్రయత్నం చేయడం మోదీకి అలవాటని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఆయన అదే చేస్తున్నారన్నారు. మోదీ అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే.. తాను నిజాలు చెప్పడమూ మానబోనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఆ పార్టీ విఫలమైందని, మహారాష్ట్రలో ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి

మిగతా 7లో..

# డిసెంబర్ 9లోపు రుణమాఫీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతుల సమస్యలను తీర్చడానికి తమ ప్రభుత్వ కృత నిశ్చయంతో ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘంలో రూ.3.5 కోట్లతో నిర్మించిన నూతన భవనాన్ని శనివారం నకిరేకల్ ఎంఎల్ఏ వేముల వీరేశంతో కలిసి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రతి రైతు సమస్యలనుప్రభు త్వం పరిష్కరిస్తుందన్నారు. 22 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని, మిగిలిన వారికి డిసెంబర్ 9లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ధాన్యాన్ని ప్రభుత్వ పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. వడ్ల కొనుగోలు

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
10-11-2024
2

## గుండెపోటుతో మరణించిన వ్యక్తికి ఆర్థిక సాయం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

.గుండెపోటుతో మరణించిన వ్యక్తి కి ఆర్థికసాహాయం అందజేశారు. మాక్లూర్ మండలంలోని వల్లభాపూర్ గ్రామవాసి, శేఖర్ గుండె పోటుతో ఇటీవలే మృతి చెందాడు .వారి కుటుంబానికి జిల్లా కురుమ సంఘ అధ్యక్షులు,కేశవేణు ఆదేశానుసారం, జిల్లా కురుమ సంఘం తరపున రూ.11000 వేల అత్యవసర సహాయంగా మండల, జిల్లా యూత్ సంఘం తరపున రూ.15000 వేలు, మొత్తం కలిపి రూ.26000 సహాయం వారి కుటుంబానికి అందజేడం జరిగింది.. శేఖర్ కుటుంబానికి సహాయాన్ని అందించిన జిల్లా కురుమ సంఘం, మాక్లూర్ మండల యూత్ సంఘానికి మృతుని కుటుంబసభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో భూరోల్ల అశోక్, సతీష్, ఆశన్న, పోతన్న, గణేష్, గంగాధర్, భూమన్న, జవహర్, కుర్మ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## రెండు లక్షల మందితో 100 ఎకరాలలో సభ

### అన్ని ఏర్పాట్లకు కసరత్తులు ప్రారంభం

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ పట్టణంలోని సారంగాపూర్ తబ్లికే జమాతే ఇస్తేమా కోసం స్థలాన్ని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ సందర్శించారు. సారంగాపూర్ లో జనవరిలో జరిగే జమాతే ఇస్తేమా సభకు స్థలాన్ని సందర్శించి విద్యుత్ రెవెన్యూ మున్సిపల్ ఆర్డబ్ల్యూఎస్ ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. రెండు రాష్ట్రాలు తెలంగాణ మహారాష్ట్ర నుంచి ముస్లిం సోదరులు 2 లక్షల మందితో దాదాపు వంద ఎకరాల్లో సభకు హాజరవుతున్నందున ప్రభుత్వం నుంచి అన్ని ఏర్పాట్లను చేయడానికి కసరత్తు మొదలుపెట్టారు. సభకు వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట నుడా చైర్మన్ కేశ వేణు, జావిద్ అక్రమ్, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నపూర్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

### పరిశీలించిన రాష్ట్ర పశు సంవర్ధక పర్యవేక్షణ అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్






చిన్నాపూర్ గ్రామంలో ,పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. పశువైద్య మరియ పశు వర్ధక ఆధ్వర్యంలో మాక్లూర్ మండల చిన్నాపూర్‌లో, మండల పశువైద్యకారులు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, ఉమమాసాహెర్, ప్రస్తుత ఇంచార్జ్ సహాయ సంచాలకులు ఎడిడియల్ ఆధ్వర్యములో పశువులకు, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భముగా పశులుకలిగిన రైతులకు, ఈ టీకాలపై అవగాహనకల్పించి, పలు సూచనలు చేశారు.పశువులకు ఈ వ్యాధి సోకేతే,, పశు వులపాల ఉత్పత్తి, పునరోత్పత్తి తగ్గుతుందని పాడి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పశువర్ధక శాఖ పర్యవేక్షణ అధికారి వి బిఆర్ఎస్ డాక్టర్ స్వామి రెడ్డి జిల్లా సహాయక సంచాలకులు బస్వా రెడ్డి పరిశీలి స్తూ, పలు సూచనలు చేశారు కార్యక్రమములో వీరితోపాటు హమ్మద్ పాషా విఏ టి.వినిత వియల్ఓ,ఆర్.కల్యాణి టీవీఓ.ఆఫీస్ సబార్డెన్స్ గంగాధర్, శ్యామల, మహేశ్వరీ, పుష్ప,గొపాలమిత్ర సుదీర్, సలీమ్,పాడిపెంపకం దారులు పాల్గొన్నారు.

## బాలోత్సవానికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఈనెల 12, 13 తేదీల్లో మోపాల్ శివారులో ప్రెసిడెన్సీ స్కూల్ లో నిర్వహించే బాలోత్సవ కార్య క్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా డిచ్పల్లి మండల కేంద్రంలో పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జిజ్ఞాసను పెంచుకోవడానికి, సృజనాత్మకతను వెలికి తీయడానికి బాలోత్సవ కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయోగపడతాయని, మన దేశంలో సైంటిస్టులు, మేధావులు లక్షల సంఖ్యలో తయారు కావలసిన అవసరం ఉందని, ఆ వైపుగా విద్యార్థులు అడుగులు వేయాలని, ఈ కార్యక్రమాలను 7 నుంచి 10 తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల కూడా విద్యార్థుల ను స్వచ్ఛందంగా బాలోత్సవ కార్యక్రమానికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, తెలంగాణ యూనివర్సిటీ నాయకులు రవీందర్, అక్షయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ ఫలాలు అందించేందుకే ఇంటింటి సర్వే

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు దిశానిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వర్తింపజేయాలనే సంకల్పంతో ఇంటింటి కుటుంబ సర్వే జరిపిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని, ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో యావత్తు దేశానికి స్ఫూర్తిగా నిలిచే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను, ఎన్యూమరేటర్లకు ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియపై తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రణాళికా శాఖ చీఫ్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష జరిపారు.

### వివరాలను పక్కాగా నమోదు చేయాలి..

హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని అన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే వారి సందేహాలు ఏమిటి అనేవి తెలుస్తాయని, తక్షణమే వాటిని నివృత్తి చేయడానికి చొరవ చూపాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా వారిని ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల



సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించేందుకు సర్వే దోహదపడుతుందని తెలిపారు. హౌస్ లిస్టింగ్ దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు.

### అంకితభావంతో పనిచేస్తూ సర్వేను విజయవంతం చేయాలి..

ఇంటింటి కుటుంబ సర్వే మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తున్నదని, నిబద్ధతతో సర్వే పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.



### ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయా : కలెక్టర్

వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమై సూచనలు చేశారు. సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్ లోని అంశాలపై ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని అన్నారు. సర్వేపై ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలన్నారు. సమగ్ర సర్వే నిర్వహించడానికి ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సీపీఓ మల్లికార్జున్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

### మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఆ మేరకు పెన్షనర్ల బాధలను ముఖ్యమంత్రికి తెలియజేయాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని, నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని, కమిటెడ్ వ్యాల్యూ ఆఫ్ పెన్షన్ రికవరీని 11 సంవత్సరాలకు కుదించాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని తదితర దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను జిల్లా కమిటీ ఎమ్మెల్యే వివరించారు. తప్పక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ను కలిసినవారిలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు, కోశాధికారి ఈవిల్ నారాయణ, నిజామాబాద్ అధ్యక్షుడు శిర్ప హనుమాన్లు, కార్యదర్శి ప్రసాద్ రావు, జిల్లా నాయకులు లావు వీరయ్య, లక్ష్మీనారాయణ, రాధా కిషన్, పూర్ణ చంద్రరావు, భోజరావు, మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గోవులను పూజించే గొప్ప సంస్కృతి కేవలం భారతదేశంలోనే ఉంది



### ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గోమాతలను పూజించే సంస్కృతి కేవలం మన భారతదేశంలోనే ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గోపాల్ బాగ్ గోశాల కమిటీ ఆధ్వర్యంలో



నిర్వహించిన గోపాష్టమి మహోత్సవం కార్యక్రమానికి అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సకల దేవతలు నిలయమై ఉండే గోమాతను పూజించే గొప్ప సంస్కృతి మన హిందూ ధర్మంలో అది భారతదేశంలోనే ఉందని అన్నారు. ఒకప్పుడు ఇంటికో గోమాత ఉండేదని, ఇప్పుడు గోవులు అంతరించిపోతున్నాయని, గోవులను పెంచే బాధ్యత రక్షించాల్సిన బాధ్యత, హిందువులుగా అందరిపైన ఉంటుందని అన్నారు. గోవు ఇంట్లో ఉండటం వల్ల కుటుంబం రోగానా బారిన పడకుండా ఉంటుందని, గోమూత్రంలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, తల్లి పాలకు సమానమైన ఆవు పాలు ఎంతో శ్రేష్ఠకరమైనవి అని అన్నారు. గోవులకు ఆక్సిడెంట్, అనారోగ్య సమయంలో ఉచితంగా తన ట్రస్ట్ ధ్వరా వాహన సర్వీస్ అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గోమాతకు పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిసినల్ కలెక్టర్ కిరణ్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట్ రెడ్డి, గోపాల్ బాగ్ గోశాల కమిటీ అధ్యక్షులు కోలా రామ్, కార్యదర్శి మాస్టర్ శంకర్, కమల్ ఇనాని, క్యాషియర్ ధన్పాల్ శ్రీనివాస్, ట్రస్టీ కైలాస్ బోయంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టికు జిల్లా రైతాంగం పక్షాన కృతజ్ఞతలు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా రైతాంగం లోవొల్టేజ్ విద్యుత్ ఇబ్బందులను గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క నిజామాబాద్ జిల్లాకు బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలలో నూతనంగా ఆరు సబ్ స్టేషన్ లో నిర్మాణానికి జిఓ విడుదల చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి జిల్లా రైతాంగం తరపున వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నిజామాబాద్ లో రైతు బజార్ వద్ద ఇండోర్ సబ్ స్టేషన్ కు అనుమతి ఇచ్చారని ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి, రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డికి, వరంగల్ సీఎండీ వరుణ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు వెంటనే సబ్ స్టేషన్ల నిర్మానికి అనువైన స్థలాన్ని పరిశీలించి నిర్మాణ పనులు మొదలు చేయాలని కలెక్టర్ కు సూచించారన్నారు.

## మానవత సదన్‌కు సమర్సిబుల్ బోర్ పంప్ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో డిచ్పల్లి లో గల మానవతా సదన్ శిశు సంక్షేమ గృహంలో నిజామాబాద్ మిషన్ 1000 సభ్యులు రాజేందర్ డిచ్పల్లి, శ్రీనివాస్ కందాలై, పవన్ దంతాల, శ్రీకాంత్ పెద్దిల సహకారంతో సబ్మెర్సిబుల్ బోర్ పంపును అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు తెలిపారు. ఎన్నారైలు మానవతా దృక్పథంతో ఈ సహకారాన్ని బాల బాలికల అవసరాల నిమిత్తం అందజేశారన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బాబురావు, శ్రీనివాసరావు, గురుప్రీత్ సింగ్, జ్ఞాన ప్రకాష్, సదన్ ప్రతినిధులు సుధాకర్ రావు, రమేష్ సిబ్బంది బాలికలు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (10-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/10/2024 5:54 AM Page 3



# ట్రస్మాను కాపాడే సమర్థులైన వారే కావాలి

- అందుకే సమర్థుడైన కిషోర్‌కు నాయకత్వ పగ్గాలు అప్పగించాం
- అప్పటి నాయకులు కొవ్వొత్తుల్లా కరిగిపోతూ ట్రస్మాకు నేటికీ వెలుగులు నింపుతున్నారు
- ట్రస్మా తాజా మాజీ అధ్యక్షుడు, గౌరవాధ్యక్షుడు ఈగ శ్యాంసుందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రెండు దశాబ్దాలుగా సుదీర్ఘ విద్యారంగ వ్యవస్థలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ వచ్చామని, అదే విధానంలో సమర్థుడైన నాయకుడు చాలా అవసరమని ట్రస్మ తాజా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత గౌరవ అధ్యక్షుడు ఈగ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం ఆయనను రాష్ట్ర సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలు పాటు కృషి చేసిన అనంతరం బోధన్ కు చెందిన కొడాలి కిషోర్ యోగ్యుడు, సమర్థుడైన నాయకుడు అని నిర్ధారించి ఆయనకు జిల్లా సంఘ బాధ్యతలను అప్పగించామన్నారు. అయితే చాలా కాలంగా బాధ్యతలను అప్పగించాలనే ఆలోచనతో సందేహంలో ఉన్న సందర్భంలో ఈ సంఘాన్ని ఎవరి చేతిలో పెట్టాలో అర్థం కాని సందేహంలో ఉన్నామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సంఘాన్ని కాపాడే నాయకుడు అవసరం ఉన్న సందర్భంలో అనుభవజ్ఞులైన సీనియర్ కరస్పాండెంట్ అయిన దిగంబర రావు సమన్వయంతో చర్చించి కొడాలి కిషోర్ ను ఒప్పించాల్సి వచ్చిందన్నారు. ఇదిలా ఉండగా రెండు దశాబ్దాల క్రితం అప్పటి మిత్రుడు గంగారెడ్డి ఆలోచనలతో ఈ ట్రస్మా ను స్థాపించామన్నారు. తాను అధ్యక్షునిగా అయిన కొంత కాలానికే దురదృష్టవశాత్తు గంగారెడ్డి స్వర్గస్తుల కావడం చాలా బాధాకరమన్నారు. అప్పటినుంచి సంఘానికి ఒంటరినయానని, ఏది ఏమైనప్పటికీ ట్రస్మా ను కాపాడాలనే దృఢ సంకల్పంతో ఇంతకాలం సమర్థవంతంగా నడిపించామన్నారు. ఒక మొక్కను నాటినామని, అది వృక్షంగా ఎదిగి ఎంతోమందికి నీడనిచ్చే విధంగా, ప్రయోజనకరంగా ఉండాలని, ఎంతటి వారు పెకిలించినా పెకలకుండా ఉండే విధంగా సమర్థుడైన నాయకుడు అవసరం అనే ఆలోచనతో ఉన్నామన్నారు. దానికోసం స్థానికంగా ఉన్నవారితో పాటు బోధన్, ఆర్మూర్ వారు ఎంతో సహకారం అందించారన్నారు. వాస్తవంగా జిల్లా అధ్యక్ష బాధ్యతలు అనుభవజ్ఞుడైన దిగంబరావుకు చెందాల్సినప్పటికీ ఆయన తనకు వచ్చిన అవకాశాన్ని కిషోర్ కు ఇవ్వాలని త్యాగం చేశారన్నారు. ఈ త్యాగం మామూలు త్యాగం కాదనే విషయాన్ని గుర్తు చేశారు. నేటి రోజుల్లో హోదా కోసం అవసరమైతే సంఘాలను చీల్చాలనే ఆలోచనలతో ఉన్న నేటి రోజుల్లో అంకిత భావానికి, త్యాగానికి దిగంబరావ్ ప్రతీకగా నిలిచారని ఆయనను అభినందించారు. ఏది ఏమైనప్పటికీ సమర్థులైన నాయకుడు ఉంటే సంఘాన్ని సమగ్రంగా నిర్వహించగలుగుతారని అన్నారు. గత 20 సంవత్సరాలుగా ఎటువంటి విభేదాలు లేకుండా నిర్వహిస్తున్న ట్రస్మా ఇదివరకు ఉన్నట్లే ఉండాలి లేదా అంతకు మించి ఉన్నత స్థాయికి చేర్చాలనే ఆలోచన తప్ప ఇతర వేరే అజెండా ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. దీనికోసం సమర్థుడైన కొడాలి కిషోర్ బాధ్యతలను స్వీకరించేందుకు అంగీకరించడం శుభ పరిణామం అని ఆయన అన్నారు. ఈ విద్య రంగ వ్యవస్థలో కిషోర్ తో ప్రయాణం చేసిన అనుభవం ఉందన్నారు. జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించేందుకు గత రెండు సంవత్సరాల పాటు ఆయనను ఒప్పించేందుకు శ్రమించామన్నారు. తనకు ఉన్న ఇతర పని భారాలు అడ్డంకిగా ఉంటాయని కిషోర్ చెప్పినప్పటికీ సంఘం కోసం, సంఘ శ్రేయస్సు కోసం, సంఘాన్ని బ్రతికించుకోవడం కోసం ముందుకు రాక తప్పదని ప్రతిపాదించడంతో ఆయన అంగీకరించారని తెలిపారు. ముఖ్యంగా ఆయనకు సహకరిస్తున్న సతీమణి సహకారం ఎంతో గొప్పదని ప్రశంసించారు. ఇదిలా ఉండగా అప్పటి ట్రస్మా నాయకులు సంఘాన్ని సమర్థవంతంగా నిర్వహించారని, ఆనాటి నుంచి నేటి వరకు ఈ వృద్ధాప్యంలోనూ కొవ్వొత్తుల్లా కరిగిపోతూ ట్రస్మాకు వెలుగులు నింపడం వారి అంకితభావానికి నిదర్శనం అన్నారు. వారి కృషిని, అంకిత భావాన్ని గుర్తించి ఈ తరం కరస్పాండెంట్లు వారి సేవలను వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అప్పట్లో కరస్పాండెంట్ లైన కుసుమలత, ప్రసన్నకుమారి, ప్రభాదేవి, సరళ మహేందర్రెడ్డి, ముజీబ్ ల భాగస్వామ్య కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు. వారి కృషి వల్లనే ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నామని, పెద్దలను గౌరవించాలని, వారిని అభినందించడం బాధ్యతగా భావించాలన్నారు. పెద్దల సలహా సూచనలు సహకారంతో ట్రస్మాను కాపాడుకునేందుకు సానుకూల దృక్పథంతో ఉంటూ ఈ సంఘాన్ని సజీవంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్, అధికార ప్రతినిధులు రామచందర్, ఆర్. సి. రెడ్డి, కోశాధికారి ఎస్. దిగంబర్ రావ్, రాష్ట్ర ముఖ్య సలహాదారుడు కొడాలి అనంతరెడ్డి, జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొడాలి కిషోర్, సి. హెచ్. శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జితేందర్ రెడ్డి ఒక చిత్రం మాత్రమే కాదు ఒక వీరుని చరిత్ర

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జితేందర్ రెడ్డి సినిమా రిలీజ్ సందర్భంగా నగరంలో ఉషామయూరి థియేటర్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ముదిగంటి జితేందర్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముదిగంటి జితేందర్ రెడ్డి జాతీయవాద సిద్ధాంతం కోసం, దేశం కోసం, ధర్మం కోసం, అఖండ భారత్ యే లక్ష్యంగా నరహంతక నక్సలైట్లకు ఎదురెల్లి ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడు జితేందర్ రెడ్డి అని అన్నారు. ఈ దేశంలో ఉండాలంటే వందే మాతరం పాడాల్సిందే అంటు వామపక్ష విద్యార్థి సంఘాల, కమ్యూనిస్ట్ ముసుగులో దేశద్రోహానికి పాల్పడుతున్న వారి పాలిట సింహ స్వప్నంగా వారికీ కంటిమీద కునుకు లేకుండా చేసిన వ్యక్తి టైగర్ జీతన్న అన్నారు. మహాభారత యుద్ధంలో అభిమన్యుణ్ణి ఒక్కొక్కరుగా ఎదుర్కొలేని కౌరవులు అందరు కలిసి ఎలా అయితే హతమార్చారో అలాగే జీతన్నాను వంద మంది ఒకేసారి చుట్టుముట్టి దారుణంగా చంపారన్నారు. చరిత్ర తెలియనివాడు చరిత్ర సృష్టించలేదు అనేది వాస్తవం చరిత్ర ముసుగులో నేటి యువతరం అసలైన చరిత్రను తెలుసుకోలేకపోతుంది అన్నారు. ఈ దేశ యువత తెలుసుకోవాల్సింది అక్బర్, బాబర్, ఔరంగా జేబుల చరిత్ర కాదని ఈ దేశం కోసం, ధర్మం కోసం, తమ ప్రాణాలు అర్పించిన రామన్న, గోపన్న, సామా జగన్ అన్న, జితేందర్ రెడ్డి లాంటి వీరుల చరిత్ర తెలుసుకోవాలన్నారు. ముదిగంటి జితేందర్ రెడ్డి జీవిత చరిత్రను వెండి తెరమీదకి తెచ్చి యువతరానికి మంచి నిర్మాణాత్మక సందేశాన్ని అందించన చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ క్షేత్రల సంఘ్ పెద్దలతో కలిసి సినిమాను ఆసక్తిగా వీక్షించారు.

# ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిఎస్సిలో ఉద్యోగం పొందిన యువకునితో పాటు పిఆర్టీయు జిల్లా సెక్రటరీగా పదవి పొందిన ఉపాధ్యాయున్ని ఘనంగా సన్మానించారు.ఎడపల్లి మండల కేంద్రంకు చెందిన రవికుమార్ ఇటీవల డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు.అలాగే ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు కిషోర్ పిఆర్టియు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకుగాను శనివారం ఇరువురిని ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.వారిని శాలువాలతో మెమోంటోలతో సన్మానించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన ఓవిద్యార్థిని నవోదయ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న నేపథ్యంలో ఆమెకు లయన్ గంగారెడ్డి తనవంతుగా కొంత నగదును అందజేశారు. భవిష్యత్ లో ఉన్నత స్థానాలు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ గంగారెడ్డి, క్లబ్ చైర్మన్ మనోజ్, ప్రతినిధులు రాకేష్ వర్మ,కదం ప్రకాష్ రావు,మెర్సి,పుష్పలత,బంజ శంకర్,కాశీనాథ్, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర పద్మశాలి సంఘంలో జిల్లా వాసులకు చోటు

**పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గంలో చోటు సాదించిన జిల్లాకు చెందిన పద్మశాలి నేతలకు జిల్లా పద్మశాలి మహిళా సంఘం ఆద్వర్యంలో సన్మానం జరిగింది. రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితు లైన జిల్లా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, గౌరవ సలహాదారులుగా నియమితులైన రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరిలకు జిల్లా పద్మశాలి సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో మహిళా సంఘం బాధ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా హన్మాండ్లు, రాజేశ్వరి మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యతకు, సంక్షేమాని కోసం కృషి చేస్తామన్నారు. జిల్లా పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు గుడ్ల చంద్రబాగ, కార్యదర్శి అమరవిక, జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి, అధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి, ప్రధాన కార్యదర్శి అవదూత దశరథం, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, నగర సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకట్ నర్సయ్య, జిల్లా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతల గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



మహారాష్ట్ర ఆర్టీసీ బస్సుఢీకొని రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకొంది.గత మూడు రోజుల క్రితం ఎడపల్లి గ్రామానికి చెందిన పల్లికొండ సాయిలు (42) గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ లో తన ద్విచక్రవాహనంలో పెట్రోల్ పోయించుకొని తిరిగి వస్తుండగా వెనక నుండి వేగంగా వస్తున్న మహారాష్ట్ర ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో సాయిలు బైకు పై నుండి పడి తలకు గాయాలై తీవ్రరక్త స్రావం అయింది.దీంతో స్థానికులు ఆయనను 108లో హుటాహుటిన నిజామాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.తలకుతీవ్ర గాయలైన పల్లికొండసాయిలు రెండు రోజులుగా చికిత్స పొంది పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం మృతి చెందాడు.సాయిలు మృతిపై ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బిసిటియు జిల్లా అధ్యక్షునిగా మాడవీడి వినోద్ కుమార్

**పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి**

**బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి**

**సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుగా మాడవేడి వినోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కేర్ డిగ్రీ కళాశాలలో బిసిటియు జిల్లా కార్యవర్గ సమావేశం బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సలహాదారులు రమణ స్వామి ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జరిగింది. నూతన కార్యవర్గంలో బిసిటియు నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షునిగా మాడవేడి వినోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్. గోపాలకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ మళ్లీ జిల్లా అధ్యక్షుడుగా ఎన్నుకున్న జిల్లా కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తూ నూతన పిఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, బిసి ఉద్యోగుల కు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, జనాభా దామాషా ప్రకారం బిసి లకు రిజర్వేషన్లు అమలు చేయాలని, 4 పెండింగ్ డిఏ లను కూడా అమలు చేయాలని, గురుకుల ఆదర్శ పాఠశాల, కెజిబివిల సమస్యలను పరిష్కరించాలని, బిసి లకు క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**బిసి ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఇదే..**

జిల్లా అధ్యక్షునిగా మాడవేడి వినోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్. గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె. రవి కుమార్, కె. రామకృష్ణ గౌరవ అధ్యక్షులుగా కే. బాబు, అసోసియేటడ్ అధ్యక్షునిగా ఏ. మోహన్, ఉపాధ్యక్షులుగా యు. విజయ్ కుమార్, ఎం. మహేందర్, డి. శ్యాంప్రసాద్, జె. శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షులుగా బి. ప్రతిభ, జి. సప్న, కోశాధికారిగా డి. రాజు, కార్యదర్శులుగా పి. చంద్రశేఖర్, టి. వినోద్ కుమార్, ఎం. మాణిక్య, ఎస్. సతీష్ కుమార్, మహిళా అధ్యక్షురాలుగా ననుగొండ విజయలక్ష్మి, గౌరవ సలహాదారులుగా కొట్టూరు రమేష్, వై. సత్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మేడిదాల ప్రవీణ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా అంబటి నర్సయ్య, వంగ శ్రీహరి, శ్రీనివాసరాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బి. కళ్యాణి, ఎ. సబిత, రాష్ట్ర కార్యదర్శులు జి. కృష్ణాజి, ఎం. వేణుగోపాల్, రాష్ట్ర గౌరవ సలహాదారులుగా టి. రమణ స్వామి, ఏ. శంకర్, డి. విజయ్ కుమార్ ఉన్నారు.

# మహిళా సమాజం ఆరోగ్యంతోనే దేశం అభివృద్ధి

**నగర మేయర్ దండు నీతూ కిరణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






మహిళలు ఆరోగ్యంగా అన్ని రకాలుగా వున్నప్పుడే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందు తుందని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. అలాంటి మహిళలను కాపాడుకోవడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ సమీపంలో గల స్నేహ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అందుల వనరుల కేంద్రంలో మహిళ సెక్స్ వర్కర్లతో మహిళ సాధికారత మహిళ ప్రాముఖ్యత పై మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ ప్రైసెస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మినిస్ట్రీ ఆఫ్ ఎమ్మెస్ ఎం ఈ - డీఎఫ్ఓ - హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా నగర మేయర్ దండు నీతూ కిరణ్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళ ఆరోగ్యంగా వుంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కుటుంబం ఆరోగ్యంగా వుంటే ఆర్థిక పురోగతి బాగుంటుంది అన్నారు. ఇలా ఒక్కో కుటుంబం ఆరోగ్యంగా ఆర్థిక పురోగతి వుంటే తెలియకుండానే దేశం ఆర్థిక పురోగతిలో ముందుంటుందన్నారు. దేశ ఆర్థిక పురోగతిలో మహిళల పాత్ర కీలకమన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి మహిళ పురుషులకు ధీటుగా ముందుంటున్నారని తెలిపారు. ప్రభుత్వాలు సైతం మహిళల ఆర్థిక పురోగతి కోసం లోన్ లు సైతం అందిస్తుందని తెలిపారు. మహిళ సెక్స్ వర్కర్ల సమస్యలు, వారు ఆర్థిక పురోగతి ఇతర విషయాలను మేయర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తమ వంతు బాధ్యతగా మహిళలకు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, గాంధీ ఆస్పత్రి సిబ్బంది మల్లికార్జున్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వనం దేవదాస్ సేవలు మరువలేనివి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పద్మశాలీల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేసిన డాక్టర్ వనం దేవిదాస్ సేవలు మరవరానివని జిల్లా పద్మశాలి సంఘం ప్రతినిధులు చెప్పారు. డాక్టర్ దేవీదాస్ అడుగుజాడల్లో నడవాలని వారు పద్మశాలీలకు సూచించారు. నిజామాబాదు జిల్లా పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వనం దేవీదాస్ జయంతిని శనివారం జిల్లా పద్మశాలి సంఘ భవనంలో నిర్వహించారు. జిల్లా పద్మశాలి సంఘం ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ దేవీదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు దీకొండ యాదగిరి, అధ్యక్షులు బిజ్జు దత్తాద్రి,వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి. రాజేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ వనం దేవీదాస్ తాను జీవించి ఉన్నంత కాలం పద్మశాలీల అభివృద్ధి కోసం పరితపించే వారన్నారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని ఆశించే వారన్నారు. పద్మశాలీలుడాక్టర్ దేవీదాస్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అవదూత దశరథం, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్,ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతల గంగాదాస్,నగర సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకట్ నర్సయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రబాగ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
10-11-2024


# 14వ వార్డులో కొనసాగిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే లో భాగంగా శనివారం రోజున బాన్సువాడ పట్టణంలోని 14వ వార్డులో కుటుంబాల వివరాలను నమోదు చేసుకుంటున్న అధికారులు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు అబ్దుల్ రజాక్ , సుభాష్ ,వార్డు కౌన్సిలర్ నార్లనంద కిషోర్, షాది ఖానా చైర్మన్ అబ్దుల్ వాహబ్ కాంగ్రెస్, నాయకులు కలీం,దావూద్ ,భగవాన్ కమిటీ అధ్యక్షులుకాజీమ్,ఆశు, తదితరులు, పాల్గొన్నారు.

## బండ గల్లీలో..

బాన్సువాడ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే శనివారం బండ గల్లీలో నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక ,విద్య,రాజకీయ కుల సర్వే నిర్వహించిన అధికారులు ఇంటింటికి తిరుగుతూ మున్సిపల్ సిబ్బంది సర్వే నిర్వహించారు.

# క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో జహీరబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌తో కలిసి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ బూత్ సాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి వారిని చేతన పరిచి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. దెగ్లూర్ కాంగ్రెస్ అభ్యర్థి నివర్తి రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడలో వరి ధాన్యం లారీ బోల్తా..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ శివారులో ధాన్యం లారీ బోల్తా పడింది .సహకార సంఘం పరిధిలోని మొగులను పల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం లోడు చేసుకుని శుక్రవారం రాత్రి వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది .దుర్గి రైస్ మిల్ కు తరలిస్తుండగా సోమేశ్వర్ శివారులోని మూలమలుపు వద్ద లారీ అదుపుతప్పి బోల్తా కొట్టింది.

# శ్రీ రామ ఆలయంలో గోమాయ ప్రమిదలతో దీపాలంకరణ, గోపూజ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కార్తీక మాసం గోపాష్టమి సందర్భంగా శనివారం రోజున సాయంత్రం 5:30 గం౹౹ శ్రీరామ కాలనీ లోని రామాలయం నందు గోపుజామహోత్సవం ,గోమయ(ఆవు పేడ) తో చేసిన ప్రమిదలతో దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమంలో పట్టణంలోని సమస్త హిందూ భక్తులు సతీ సామెతంగా విచ్చేసి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . గోమయ ప్రమిదలునిర్వహకులేఅందించటం జరిగింది . భక్తుల నుండి విశేష స్పందన లభించింది.

# సంగమేశ్వర ఆలయానికి ఆమ్లిఫైర్, స్పీకర్ బాక్స్ విరాళం

## అందించిన కౌన్సిలర్ గంగవరపు కిరణ్...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ చౌరస్తాలో గల అతి పురాతనమైన సంగమేశ్వర్ మందిరానికి కార్తీక మాసం శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కౌన్సిలర్ గంగావరపు కిరణ్ ఆమ్లిఫైర్, ఒక స్పీకర్ బాక్స్ విరాళంగా అందజేశారు. ఆలయ అర్చకులుమతంసంగమేశ్వరప్పకు శనివారం సాయంత్రం అందజేశారు. భక్తి గీతాలతో పాటు ఆధ్యాత్మిక విషయాలు భక్తులకు తెలియజేయడానికి ఎంప్లిఫైర్, స్పీకర్ బాక్స్ ఉపయోగపడుతుందని దాత కౌన్సిలర్ గంగవరపు కిరణ్ ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాల అంజిరెడ్డి, చరణ్ రెడ్డి ,భాను, శివ, వంశీ ,యోగితోపాటు శివ భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# అప్రెంటిస్ షిప్ మేళాను సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నవంబర్ 11న నిర్వహించు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళాను జిల్లాలోని ఐటిఐ పూర్తి చేసిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పట్టణంలోని ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ కు చెందిన మేధా సర్వో డ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఎలక్ట్రీషియన్ ట్రేడ్ లో 100 ఖాళీలు, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ ట్రేడ్ లో 60, ఫిట్టర్ ట్రేడ్ లో 100 ఖాళీలు, కరీంనగర్ ఆదర్శ ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో మెకానిక్ డీజిల్ ట్రేడ్ లో 40 ఖాళీలు, అదేవిధంగా ప్రీమియర్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ లో డ్రాఫ్ట్ మెన్, సివిల్ ట్రేడ్ లో 100 ఖాళీలు కలవని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు రెస్యూమ్, బయోడేటా ఫాం, అప్రెంటిస్ షిప్ రిజిస్ట్రేషన్ కాపీ, ఎస్ఎస్సి మెమో, ఐటిఐ మెమో తోపాటు ఎన్టిసి సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్ కాపీ, రెండు ఫోటోలతో అప్రెంటిస్ షిప్ మేళాకు హాజరు కాగలరని సూచించారు.

# ఆకస్మికంగా రైల్వే ట్రాక్ మరమ్మత్తులు.. ఇబ్బందులు పడ్డ వాహనదారులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఆకస్మికంగా రైల్వే ట్రాక్ పనులు ప్రారంభించడంతో తమ గమ్యస్థానాలకు చేరుకోలేక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఈఘటన ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకొంది.రైల్వే అధికారుల నిర్లక్ష్యంపై వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని బోధన్, నిజామాబాద్ ప్రధాన రహదారిపై రైల్వే గేటు దగ్గర శనివారం రైల్వే శాఖ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఆకస్మికంగా ట్రాక్ మరమ్మత్తులు ప్రారంభించారు. ముందస్తుగా ఎవరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే మధ్యాహ్నం రెండు గంటలకు పనులు ప్రారంభించడంతో సమాచారం తెలియని అటువైపుగా వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు గంటన్నరకు పైగా ట్రాఫిక్కుఅంతరాయం ఏర్పడడంతో ట్రాక్ కు ఇరువైపులా వెళ్లే వందలాది వాహనదారులు, ప్రయాణికులు రైల్వే ట్రాక్ మరమ్మతులు కారణంగా ఇబ్బందులు పడ్డారు. గతంలో రైల్వే ట్రాక్ మరమ్మతు పనులకు గాను రైల్వే అధికారులు వారం రోజుల ముందు సమాచారం ఇచ్చేవారు. మరమ్మత్తుల కారణంగా వాహనాల రద్దీని నియంత్రించేందుకు మరో మార్గం గుండా వెళ్లాలని సూచించేవారు. పోలీసు, రెవెన్యూ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసేవారు. అయితే ఈసారి అలాంటిసమాచారమేమి ఇవ్వకుండానే హడావిడిగా, అకస్మాత్తుగా పనులు ప్రారంభించడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇదిలాఉండగా హడావుడిగా ట్రాక్ మరమ్మతులు చేసినప్పటికీ బీటీ రోడ్డుకు సమాంతరంగా కంకర వేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయలపాలయ్యారు. రెండు గంటల పాటు రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో బస్సుల్లో వెళ్లే ప్రయాణికులు తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రైల్వే అధికారుల అనాలోచిత పనుల కారణంగా రహదారిపై వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. ఇకనైనా రైల్వే అధికారులు పనులు ప్రారంభించే ముందు ప్రత్యామ్నాయల ఏర్పాట్లు,సూచికలు చేయాలని, ముందస్తు సమాచారం ఇవ్వాల ని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# కార్మికుల గొంతు నొక్కుతున్న సింగరేణి యాజమాన్యం

## ప్రశ్నిస్తే చార్జిషీట్, సస్పెండ్లతో వేధింపులు

## ముక్తకంఠంతో ప్రతిఘటించిన కార్మికులు, కార్మిక సంఘాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



సింగరేణి యాజమాన్యం లోపాలపై గళం ఎత్తిన కార్మికులను ఛార్జ్‌షీట్ లు, సస్పెండ్ లతో వేధిస్తూ, కార్మికుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఏరియాలోని కేకే 5 గని పై గనిలో ప్రమాదవశాత్తు మ్యాన్ రైడింగ్ పై నుండి పడి తోటి కార్మికుడు మృతి చెందగా, కార్మికులు మృతిపై కార్మికులు, కార్మిక సంఘాల నేతలు గదనిపై ఆందోళనలు నిర్వహించారు. ఈ విషయమై గుర్రుగా ఉన్న సింగరేణి యాజమాన్యం గని లో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులకు చార్జ్ షీట్ జారీ చేసి, నాలుగు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని గడువు విధించింది. గనిలో చనిపోయిన కార్మికుని మృతిని గని ప్రమాదంగా పరిగణనలోకి తీసుకోవాలనే కార్మికుల న్యాయమైన డిమాండ్ కై యాజమాన్యానికి వ్యతిరేకంగా సుమారు 200 మంది కార్మికులు ధర్నా చేస్తే, యాజమాన్యం, మరికొందరు కొంతమంది పై కక్షపూరితంగా చార్జ్ షీట్ దాఖలు చేశారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం మని నినాదించే సింగరేణి యాజమాన్యం కుటుంబంలో ఒక వ్యక్తి చనిపోయారని ఆందోళన చేస్తే, కుటుంబంలోని వ్యక్తులను వేధింపుల గురి చేయడం ఇదేనా సింగరేణి స్ఫూర్తి అని కార్మికుల, కార్మిక సంఘాల నేతలు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. కేవలం కొంతమంది కార్మిక సంఘాల నేతల వైఖరి మూలంగానే వేరే యూనియన్ కు ప్రాతినిధ్యం కార్మికులకు చార్జ్ షీట్ అందజేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై శుక్రవారం గనిపై కార్మికులు, సిఐటియు, టిబిజికేఎస్, ఐఎన్టియుసి నాయకులు ఆందోళన నిర్వహించగా, గుర్తింపు సంఘమైన ఏఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో ఆయా యూనియన్ నాయకులు గని యాజమాన్యంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా గని మేనేజర్ చార్జ్ షీట్ విషయమై ఏరియా అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరిస్తామని హామీ అందజేయడంతో కార్మికులు ఆందోళన విరమించారు. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ తోటి కార్మికుడు చనిపోతే అతని మృతుని గని ప్రమాదంగా గుర్తించాలనే న్యాయమైన డిమాండ్ పై యాజమాన్యానికి వ్యతిరేకంగా కార్మికులు ఆందోళన చేస్తే, కావాలనే కొందరి కార్మికులకు కక్షపూరితంగా చార్జ్ షీట్ జారీ చేయడం వలన కార్మికులకు మానసికంగా, ఆర్థికంగా నష్టం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి చర్యలతో కార్మిక వర్గానికి ఏమి సందేశం ఇస్తుందో యాజమాన్యం ఆలోచించాలని సూచించారు. ఈ విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని, ఈ చర్యల వలన సింగరేణిలో పారిశ్రామిక సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. యాజమాన్యం ఇటువంటి ఆలోచనలు విరమించకపోతే సింగరేణి వ్యాప్తంగా జరిగే ఆందోళనలకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# సన్నం, దొడ్డు రకాల వరి పంటలకు 500 బోనస్ ఇవ్వాలి

## చందూరి హన్మాండ్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ల సమయంలో వరికీ 500 బోనస్ ఇస్తాం అని చేపి ఇపుడు సన్నలకు మాత్రమే బోనస్ ఇవ్వడం రైతు లను మోసం చేయడమే అదేవిధంగా మైక్రో మీటర్లతో వరి గింజలను 6 యం యం పొడవు కంటే తక్కువ ఉ ఒడకుండదు వెడల్పు 2 ఏం ఏం ఎక్కువ కాకుండా ఉండాలి ఇంకా తేమ శాతం 17 ఎక్కువ ఉ ఒడకూడదు నిబంధనలు పెట్టడం చాలా బాధాకరం. అదేవిధంగా సన్నలలో కూడా కేవలం 33 రకాల వడ్లు మాత్రమే తీసుకోవడం రైతు లను ఇబ్బంది పెట్టడమే ఇప్పటికైనా ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీ మేరకు సన్నం దొడ్డు రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి ఇప్పటికే చాలామంది రైతులు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ఆలస్యం చేయడం వలన దళారులకు అమ్మి నష్టపోవడం జరిగింది .మిగిలిన రైతులకైనా కనీసం ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేసి మద్దతు ధరతో పాటే బోనస్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను అని కామారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి చందూరి హనుమాన్లు యాదవ్ శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మృతురాలని పరామర్శించిన పుటపాక టిఆర్ఎస్ గ్రామ శాఖ



టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు నియోజకవర్గం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన కొండోజు సత్యనారాయణమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన పుట్టపాక టిఆర్ఎస్ గ్రామ శాఖ. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క గాలయ్య,ఆడెపు పరదేశి, ఆడెపు సురేష్,కర్నాటి శ్రీనివాస్,గజం శ్రవణ్,ఎండి సమీర్, దోటి లింగయ్య.బొల్లపెల్లి వెంకటేష్, బట్టు విజయ్,బయ్య స్వామి, అయిత రాజు రాములు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**వలిగొండ మండలం సంగంలో జరిగిన మూసి పాదయాత్ర సందర్భంగా చేసిన హింసాత్మక బెదిరింపులకు నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై కేసు నమోదు చేయాలంటూ రాచకొండ డిసిపికి వివిధ పత్రాన్ని అందజేస్తున్న టిఆర్ఎస్ నాయకులు.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

# రోజుకో ముసుగులో సైబర్ వల

## లింక్స్ పై క్లిక్ చేస్తే డబ్బులు హుష్ కాకి

## పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రోజుకొక ముసుగులో సైబర్ నేరస్తులు వల విసిరి ప్రజలను మోసం చేస్తూ చేస్తున్నారని, మొబైల్ వాట్సాప్ గ్రూప్ లకు వచ్చే గుర్తు తెలియని ఏపీకే అప్లికేషన్లు క్లిక్ చేయడం వల్ల సైబర్ నేరస్తుల వలకు చిక్కుకునే అవకాశం ఉందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిర్రకుంట గ్రామానికి చెందిన మాసినేని రాజేందర్ అనే వ్యక్తి వాట్సాప్ కి అక్టోబర్ 9న ఏపీకే ఫైల్ రాగా, అతను తెలియకుండా దానిని క్లిక్ చేయడంతో, అతని మొబైల్ పై అతనికున్న నియంత్రణ కోల్పోయి, రాజేందర్ కు తెలియకుండానే అతని బ్యాంక్ ఖాతా నుండి 50 వేల రూపాయలు పోయినట్టు రాజేందర్ కి మెసేజ్ వచ్చింది. సైబర్ మోసానికి గురైనట్టు గ్రహించిని రాజేందర్ వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేశాడు. ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ప్రజలు ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, గుర్తు తెలియని లింక్స్ ను ఓపెన్ చేయొద్దని సూచించారు.

# ఏడాది సంబురం

## 26 రోజుల పాటు సంబురాలు

## ఈ నెల 14 నుంచి డిసెంబర్ 9 వరకు జరగనున్న వేడుకలు

## రాష్ట్రవ్యాప్తంగా సాంస్కృతిక ఉత్సవాలు

## కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూ ర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో ప్రజా విజయోత్సవాలను నిర్వహించేందుకు సర్కారు సిద్ధమవుతోంది. ఈ నెల 14 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు 26 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉ త్సవాలు నిర్వహించనున్నట్టు ఉప ము ఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క తెలిపారు. ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అ ధ్యక్షతన శనివారం సచివాలయంలో జ రిగింది. ఈ సమావేశంలో మంత్రి పొ న్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజాల, ప్రజా కవి జయరాజ్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కా ర్యదర్శి జయేష్ రంజన్, ముఖ్య కార్యదర్శులు రవి గుప్తా, క్రిస్టినా జోంగ్తు, ఎం శ్రీధర్, కార్యదర్శి దాసరి హరిచందన, లోకేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏడాది కాలంలో ఎన్నో అభివృ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. చేపట్టిన కార్యక్రమాలను, ప్రభు త్వ విజన్‌ను తెలియచేసేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ 26 రోజుల కార్యక్రమాల్లో ప్రభుత్వ గ్యారెంటీ పథకాలైన మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉ చిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇం దిరా మహిళా శక్తి తదితర పథకాలతోపాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చై తన్య పరుస్తామని తెలిపారు. ఇప్పటికే 50 వేల ఉద్యోగాలను ఇచ్చామని, దాదాపు రూ. 18 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలు మాఫీ చేయడంతో పాటు మహిళా సంఘాలకు 20 వేల కో ట్ల వడ్డీ లేని రుణాలను అందచేశామని గుర్తు చేశారు. నెహ్రూ జయంతి సందర్భంగా ఉత్సవాలను ప్రారంభిస్తామని చెప్పారు. చివరి రోజైన డిసెంబర్ 9 న హైదరాబాద్‌లో వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు, లేజర్ షోలు, క్రాకర్స్ ప్రదర్శన తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మధ్యకాలంలో టీజీపీఎస్సీలో ఎంపికైన గ్రూప్ 4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తామన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన పాలసీ విధానాలను ప్రకటిస్తామని వివరించారు. పలు కంపెనీలతో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చకోవడం, స్పోర్ట్ యూనివర్సిటీకి ఫౌండేషన్, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారా మెడికల కళాశాలల ప్రారంభోత్సవం, ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఏర్పాటు చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
10-11-2024


## కుటుంబ సర్వేకు సహకరించండి

**పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కొరకు వచ్చే సిబ్బందికి పట్టణ ప్రజలు సహకారం అందించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు కోరారు. పట్టణంలోని వివిధ వార్డులో శనివారం ఆయన పర్యటించి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేస్తున్న పత్రాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి ఇంటికి మున్సిపాలిటీ తరపున ఎన్యూమరేటర్లు వచ్చి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. పట్టణ ప్రజలు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ధరణి పాస్ బుక్కులు, ఇద్దరు దస్తావేజులు అందుబాటులో ఉంచుకోవాలని, వివరాల సేకరణ భాగంగా కొన్ని పత్రాలు ఉంచుకుంటే వేగంగా సమాచార సేకరణ పూర్తవుతుందని, ముఖ్యంగా ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పట్టాదారు పాసు బుక్కులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఇంటి యాజమానులు ఎన్యూమరేటర్లు వచ్చే సమయానికి ఇబ్బంది పడకుండా, ముందుగానే పత్రాలను సిద్ధం చేసుకుంటే వివరాలను సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలు నమోదు పూర్తైన తర్వాత కుటుంబ యజమాని తెలిపిన వివరాలను నిజమేనని ప్రకటిస్తూ సంతకం చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం

**రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్దంగా నడుచుకోవాలి**

**సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి**

**దేశ ప్రజలకు ఆయుధం ఎర్రజెండా పోరాటాలు**

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**సిపి(ఐ)ఎం జిల్లా నూతన కమిటీ 13 మందితో ఎన్నిక**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరల అధికారంలోకి రావడంతో దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని జమిలి ఎన్నికలు జరపాలని చూస్తుందని, అలా చేయడం ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదమని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా మూడో మహాసభలకు శనివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం శ్రేణులు రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో, నినాదాలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో సిఈఆర్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కులగణన ను సైతం బీజేపీ జీర్ణించుకోవడం లేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను అమలు చేయకుండా, హైడ్రా పేరుతో చెరువులు, కుంటలు, నాళాలు అక్రమణ గురైన వాటిని తొలగించాలని ఒకటి, రెండు పెద్ద పెద్ద కన్వెన్షన్లు తీసేసి, తర్వాత ఇల్లు కట్టుకున్న పేద, మధ్యతరగతి కుటుంబాల ఇండ్లను ధ్వంసం చేసిందని, మరి ఆ ఇల్లులు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చింది అధికారులు, ప్రభుత్వమే నని, అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం పైన అధికారుల పైన ఏమైనా చర్యలు తీసుకున్నారా, లేదా అని ప్రశ్నించారు. మూసీ నది సుందరికరణ, ప్రక్షాళన చేస్తామని ప్రభుత్వం చెప్పడం మంచిదే కానీ ఆ మూసీ లో కాలుష్యాన్ని కలిపే కంపెనీల పైన ఎలాంటి చర్యలు లేవన్నారు. మూసీ చుట్టూ పేద ప్రజలు కట్టుకున్న 15 వేల ఇళ్లను కూలగొట్టి, వాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పడం మంచిదే కానీ, ముందు అక్కడ ఉన్న పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చిన తర్వాతనే ఆ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దామగుండం అడవి లో రావికార్డర్ కొరకు 12 లక్షల చెట్లను నరికి, అక్కడ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెబుతుందని, ఎక్కడ ప్రభుత్వ భూములు లేవా, చెట్లను మొత్తం నరికి చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గ్రూప్-1 పరీక్షల్లో సైతం ప్రభుత్వం అనాలోచితంగా ముందుకు వెళుందని, రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా ఏదైనా చేసే ముందు ప్రతి పక్షాల తోటి మాట్లాడి సలహాలు సూచనలు తీసుకుని చేస్తామని చెప్పినా ముఖ్యమంత్రి కనీసం ఇప్పటివరకు ప్రతిపక్షాలతో మాట్లాడలేదని, ప్రజాస్వామ్య బద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్నటువంటి ముఖ్యమైన సమస్యలు కాళేశ్వరం ప్రాణహిత ముప్పు నీటి సమస్యకు పరిష్కారం చూపాలని, శ్రావణ్ పల్లి బొగ్గు గనులను, సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే ఇవ్వాలన్నారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, స్కిం వర్కర్లు, సింగరేణి కాంట్రాక్టు, అసంఘటిత రంగ కార్మికులకు 73వ షెడ్యూల్ ఎంప్లాయిస్ జిఓ లను గెజిట్ చేసి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత, పెన్షన్, ప్రమాద బీమా తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం సిపి(ఐ)ఎం పార్టీ జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. సిపి(ఐ)ఎం జిల్లా కార్యదర్శిగా సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా గోమస ప్రకాష్, కనికరపు అశోక్, ఎర్మ పున్నం, జిల్లా కమిటీ సభ్యులు బోడంకి చందు , గుమస అశోక్, దాగం రాజారం, దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్ , శ్యామల ఉమారాణి , కే ప్రేమ్ కుమార్, కొండగోర్ల లింగన్న లు ఎన్నికైయ్యారు. ఈ సమావేశంలో సిపి(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, జి రాములు, భూపాల్,రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, నాయకులు ఎస్ వెంకటస్వామి లు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న నీరా కేంద్రాన్ని ప్రారంభించాలి

**కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

నందనం లో నిరుపయోగంగా ఉన్న నీరా కేంద్రాన్ని పనులు పూర్తిచేసి త్వరగా ప్రారంభించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా నందనం లో నిరుపయోగంగా ఉన్న నిరా కేంద్రాన్ని స్థానిక సొసైటీ అధ్యక్షులు బాలరాజు గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగిందని బిల్డింగ్ నిర్మాణం పూర్తయిందని అందుకు సంబంధించిన మిషనరీ నిర్మాణం చేశారని తెలిపారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నిరుపయోగంగా పడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వము వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి నీరా కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఐదు ఎకరాలు టాడి కార్పొరేషన్ కు సంబంధించిన భూమి ఉన్నదని విస్తారంగా తాటి ఈత చెట్లు ఉన్నాయని మిగతా పనుల కోసం తగిన బడ్జెట్ కేటాయించి టాడి కార్పొరేషన్‌కు అప్పగించాలని కోరారు. నీరా, తాటి ఈత అనుబంధ ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయని హైదరాబాదు నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ కు మరియు వివిధ ప్రాంతాలకు సమృద్ధిగా నీరా ను బాటిలింగ్ చేసి పంపిణీ చేయవచ్చునని అన్నారు. బుట్టలు, బ్యాగులు, దండలు తదితర ఫ్యాన్సీ వస్తువులను తయారుచేసి మార్కెటింగ్ చేయవచ్చునని ఫలితంగా గీత కార్మికులకి ఉపాధి కలుగుతుందని తెలిపారు. బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ తక్షణమే జోక్యం చేసుకొని పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించాల్సిందిగా కోరుతున్నామని చెప్పారు. వారి వెంట కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, వి. వెంకట నరసయ్య తదితరులున్నారు.









## ఆర్థిక అక్షరాస్యత పొదుపులతోనే సాధ్యం...!

**ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపులతోనే సాధ్యమని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలకు, రైతులకు పొదుపు సంఘాల ఏర్పాటు పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు, లింగ బేధం లేకుండా మహిళలు, రైతులు, కార్మికులు, కూలీలు తదితర రంగల్లో ఉన్నవారందరూ పొదుపు చేసుకొని సంఘాలుగా ఏర్పడి ధీమాగా ఉండాలని కోరారు. ప్రస్తుత కాలంలో నిరుపేద, పేద, మధ్యతరగతి కుటుంబంలో కనీస అవసరాలకు అనుగుణంగా ఉండాలంటే పొదుపు ఎంతో అవరమన్నారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ మడల కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు , దంతాలపల్లి మండల కో ఆర్డినేటర్ మద్దిరాల అఖిల్,అబ్బాయిపాలెం విలేజ్ కో ఆర్డినేటర్ జినక సువార్త, తానంచర్ల కో ఆర్డినేటర్ సీత వీరభద్రం, రాంపురం కో ఆర్డినేటర్ బందు పరశురాములు, గాలివారిగూడెం కో ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరి, గిరిపురం కో ఆర్డినేటర్ పెద్దబోయిన కుమారస్వామి , బురహాన్ పురం కో ఆర్డినేటర్ గుగ్గిల గంగాభవాని, ఎల్లంపేట కో ఆర్డినేటర్ ఆలేటి వంశీ , గాలివారిగూడెం మాజీ సర్పంచ్ ఏడెల్లి రాములు, అబ్బాయిపాలెం గ్రామస్థులు జినక కృష్ణమూర్తి,జే రామన్న, జినక సోమక్క, జిన్న మైసయ్య, ఎర్ర వెంకన్న, జంపయ్య, మేస్త్రి వెంకయ్య, పోలేపంగు ఎల్లయ్య, పడిశాల పద్మ, ఈదురు ప్రభాకర్, బిరోల్ వెంకటమ్మ , మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## చిట్టా మంగమ్మ దశదినకర్మకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో చిట్టా మంగమ్మ దశదినకర్మ కు ఖమ్మం జిల్లా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని చిట్టా మంగమ్మ పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిట్టా మంగమ్మ కుమారులు చిట్టా కోటిరెడ్డి చిట్టా సైదిరెడ్డి,చిట్టా లక్ష్మారెడ్డి,చిట్టా బాబు రెడ్డి, వెంకటరెడ్డి,రామి రెడ్డి,చిట్టా సత్యనారాయణ రెడ్డిలని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ మచ్చ విజయబాబు, ముష్టికుంట్ల టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొప్ప కృష్ణ,బోనకల్ మండల టిఆర్ఎస్ పార్టీ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు బంధం నాగేశ్వర రావు,చాంద్ పాషా మండల సీతారాం, ధారగానీ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన తహసిల్దార్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని, పక్కాగా వివరాలు సేకరించాలని మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఆదేశించారు. శనివారం మండలంలోని బోనకల్లు గ్రామంలో బ్లాక్ నెంబర్ 69 ముత్యాలమ్మ సెంటర్,రావినూతల గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో మండల వ్యాప్తంగా 16378 ఇళ్లకు స్టిక్కర్ వేసి గుర్తించి,144 ఎన్యుమరేటర్ బ్లాకులుగా విభజించడం జరిగిందని,110 మంది ఎన్యుమరేటర్స్ తో పాటు,9 మంది సూపర్వైజర్లు ఈ సర్వే ప్రక్రియను పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,సరైన సమాచారం ఇస్తే భవిష్యత్తులో వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వివరాలన్నీ ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని సర్వే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి ఆర్ఐ జి లక్ష్మణ్ ఉన్నారు.

## ఎడపల్లి మండలంలో ప్రారంభమైన కుటుంబ సర్వే...

**అంశాల కోడ్ లలో తప్పులు... అయోమయంలో అధికారులు...**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ఎడపల్లి మండలంలో పలు గ్రామాల్లో శనివారం ప్రారంభం అయింది. ఈ నెల 6నుండి మూడు రోజుల పాటు కొనసాగిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కర్ల అంటివేత శుక్రవారంతో ముగియగా ఎడపల్లి మండలంలోని కొన్ని గ్రామాల్లో శనివారం సైతం కొన సాగింది. మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇంటింటికి స్టిక్కర్ల అంటివేత కార్యక్రమం శనివారం సైతం కొనసాగింది. దీనిపై శుక్రవారం మండలానికి విచ్చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ సైతం ఓమండల స్థాయి అధికారిని మందలించినట్లు తెలిసింది.ఎడపల్లి మండల కేంద్రంతో పాటు, ఎమ్మెసిఫారం, జాన్కంపేట్ తదితర గ్రామాల్లో సర్వే కొనసాగాల్సిన మొదటి రోజు హడావుడిగా స్టిక్కర్లను ఇంటింటికి అంటివేశారు.అలాగే మండలంలోని మరికొన్ని గ్రామాల్లో ఎన్యూమరేటర్లు ఇంటింటి సర్వే ప్రారంభించగా ఒకొక్క కుటుంబ వివరాలు నమోదుకు గంటకు పైగా పడుతుందని ఎన్యూమరేటర్లు పేర్కొంటున్నారు. అంతేకాకుండా సర్వేకు సంబంధించిన వివరాలకు,వాటికీ సంబదించిన కోడ్ లకు పొంతనలేకపోవడంతో ఎన్యూమరేటర్లు ఇబ్బందులు పడ్డారు. బుక్ లెట్లో క్రమసంఖ్య ఒకటైతే, కోడ్ బుక్ లో మరో క్రమసంఖ్య ఉండడం సర్వే పత్రంలో ఉన్న క్రమ సంఖ్యకు, కోడ్ బుక్ లో ఉన్న క్రమసంఖ్యకు పొంతన లేకపోవడం,పలు అంశాలకు సంబందించిన కోడ్ లు క్రమ సంఖ్యలు ఒకే రకంగా లేకపోవడం సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు అయోమయంతో తికమక పడ్డారు.ఏమైనా తప్పిదాలు జరిగితే తామే బాద్యులు కావాల్సి వస్తుందని,ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఎన్యూమరేటర్లు భయబ్రాంతులకు గురవుతున్నారు.

## మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్,ఆదేశానుసారంగా తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గంట సందీప్, మాల మహానాడు నాయకులు మద్దెల ప్రభుదాస్, గంట యాకూబ్, వేరుపుల వెంకన్న, చింటూ, ఆధ్వర్యంలో శనివారం నాగారం మండలంలోని వర్తమానుకోట గ్రామంలో నూతనంగా మాల మహానాడు కమిటీ ఎన్నిక జరిగిందని వారు తెలిపారు. గౌరవ సలహాదారునిగా ఎడ్ల బాబు,గ్రామ మాల మహానాడు అధ్యక్షునిగా జాజుల సమేలు, ఉపాధ్యక్షులుగా సంగిశెట్టి మదర్, ప్రధాన కార్యదర్శి గండమల్ల శాతయ్య, కార్యదర్శి ఉయ్యాల యాకోబు, కోశాధికారి ఉయ్యాల కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా మేడే రాజు, ఉయ్యాల బిక్షం, రాములు, కట్ట వెంకన్న, ఎడ్ల శీను ఎన్నుకోబడినట్టు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియాలోని ఆర్కే ఓసిపి ప్రాజెక్ట్ అధికారిగా సేవలందించి, ఇల్లందు ఏరియా లోని కేకే ఓసిపి గా ప్రాజెక్ట్ అధికారిగా బదిలీపై వెళ్తున్న గోవిందరావు ను శనివారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా ఇంచార్జ్ జిఎం రాందాస్, ఏరియా ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోవిందరావును శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. అనంతరం ఏరియా ఇంచార్జ్ జిఎం రాందాస్ మాట్లాడుతూ, ఏరియాలో గోవిందరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ప్రాజెక్ట డిజిఎం లు,హెచ్ఓడి లు, గ్రూప్ ఏజెంట్లు, వివిధ గనుల, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (10-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/10/2024 5:54 AM Page 6



# మూసి సుందరీకరణనా? పునరుజ్జీవ శుద్ధీకరణనా?

- రాష్ట్ర ప్రజల ముందు డిపిఆర్ ప్రణాళికను ముందు ఉంచాలి
- రాష్ట్రాన్ని పరిపాలించే చేతగాక కెసిఆర్ కుటుంబంపై అవాకులు చేవాకులా..
- రాష్ట్ర మహిళలకు బతుకమ్మ చీరలు పంచని ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వాన్ని విమర్శిస్తారా
- సంగెం వాగు భీమలింగం కత్వ నుండి సభా వేదిక వరకు నడిచి డాంబికాల ప్రకటనలా?
- ఆగమశాస్త్రం ప్రకారం యాదిగుట్ట క్షేత్రాన్ని కెసిఆర్ నిర్మించారు
- చేతనైతే అభివృద్ధి పరచండి? విమర్శలు వద్దు
- తెలంగాణ రాష్ట్ర ప్రదాత కేసీఆర్ ను విమర్శిస్తే సహించేది లేదు
- బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తుంది. అప్పుడే చాప కిందనీరులా ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంటు న్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఇందిరమ్మ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచేందుకు చేతగాక మూసి సుందరీకరణ పేరుతో కెసిఆర్ కుటుంబాన్ని అస్తమానం విమర్శించు కుంటూ పోతే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సహించేది లేదని యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ అగ్ర నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలు హుందాతనంతో వ్యవహరించాలి తప్ప దిగజారుడు విమర్శలు చేస్తే సమయం, సందర్భంగా ప్రజలే బుద్ధి చెప్పబోనున్నారని వివరించారు. శనివారం యాదాద్రి భువన గిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాలు వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన యాదిగిరిగుట్ట దేవస్థానంలో కుటుంబ సమేతంగా జన్మదిన వేడుకలు జరుపుకొని ఆలయ నిర్మాణం పై విమర్శలు సంధించడం సారి కాదన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టే భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికను ప్రజల ముందు ఉంచాలని బిఆర్ఎస్ నాయకులు హితవు పలికారు.ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారాన్ని చేజిక్కించుకున్న మీరు, రాష్ట్రంలోని అన్ని దేవాలయాలల్లో ప్రమాణాలు చేసి ఎట్టకేలకు సంగం భీమ లింగంపల్లి కథలో వెలసిన శివున్ని ఆ లింగరం చేస్తే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు అవుతాయా అని అన్నారు. రాష్ట్ర మహిళలకు బతుకమ్మ చీరలు పంచని మీరు మూసి సుందరీకరణ, శుద్ధికరన పేరుతో కాలయాపన చేస్తున్నారని తీవ్రంగా బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. నాడు రాష్ట్ర అభివృద్ధిపై పలు విమర్శలు చేసిన కోహన మేధావులు ప్రస్తుత ప్రభుత్వ పనితీరుపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాజకీయంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ లను భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం రాజకీయ భవిష్యత్తును కల్పించిన విషయం వారు మర్చిపోయారని. ఒకానొక సమయంలో కేసీఆర్ లాంటి రాజకీయవేత్త తన రాజకీయ చరిత్రలో చూడలేదన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కెసిఆర్ నే విమర్శించడం ఆయన అనైతిక రాజకీయ చరిత్రకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు మూసి ప్రక్షాళన పేరుతో రాజకీయాలు చేయడం సారి కాదన్నారు. ముందుగా రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసి సుందరీకరణ పనులు చేపడుతారా లేక మూసి పునరుజీవనది ప్రక్షాళన శుద్దీకరణ పనుల కోసమా అన్న విషయాన్ని డిపిఆర్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ఇంద్రమ్మ రాజ్యమా, లేక దూ షణలపర్వం యాజమాని ప్రశ్నించారు. పోలీస్ శాఖకు అధు నాతన వాహనాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ అని వారన్నారు. భువనగిరి జిల్లాలోని భువనగిరి ఎమ్మెల్యే కొమ్మ అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల లయలు ఈ ప్రాంత అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేసుకుని ప్రభుత్వంతో పోరాడి నిధులు తెచ్చి అభివృద్ధి పరచాలే తప్ప టిఆర్ఎస్ పై విమర్శలు చేస్తే అభివృద్ధి నిధులు వస్తాయా అని వారు ప్రశ్నించారు. అన్నదాతలు పండించిన వరద వరి ధాన్యాలను కొనుగోలు చేసే నాధుడు లేకపోయినప్పటికీ ప్రశ్నించ లేని ఎమ్మెల్యేలు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎలా పాటుపడతారని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలోని టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కేసులకు భయపడరని, బీరోచితంగా పోరాడే తత్వాన్ని కెసిఆర్ కల్పించారని వారు గుర్తు చేశారు. ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డిగ్రీ కాలేజ్ చేస్తానన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన స్వార్ధపూరిత రాజకీయాలతో కాలం వెలుగుచుతున్నాడని వివరించారు. భువనగిరి పట్టణ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం బడ్జెట్ మంజూరు చేసిన విద్యుత్ కోళ్లకు తీగలు అమర్చడంలో ఆయన విఫలమయ్యాడని వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేస్తే, పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే గుట్టకు తరలించకపోయే ప్రయత్నం చేస్తున్నాడని, ఈ నియోజకవర్గ ప్రజలు వీరోచితంగా పోరాటాలకు సిద్ధమని, ఎవరిని ప్రయత్నాలు చేసినా జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ ఉండాలని టీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సంగం గ్రామానికి పోయే దారిలోనే నందనం కల్లుగీత పారిశ్రామిక సంస్థ ఏర్పాటుచేసిన కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో భువనగిరి ఎమ్మెల్యే ఘోరంగా విఫలమయ్యాడని వారు విమర్శించారు. ఇప్పటికైనా భువనగిరి ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం దృష్టి సారించి ప్రజల మన్ననలు పొందాలని వారు హితో పలికారు. ఈ మీడియా సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సమన్వయ మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆంబోతుల కిరణ్ కుమార్, మాజీ ఎంపీపీ అధికారం లక్ష్మీనారాయణ గౌడ్, డాక్టర్ రేకల శ్రీనివాస్, శివ, మైనార్టీ నాయకులు ఖాజ్జాం, బబ్లు ముజీబ్, సాయి, నాగారం సుజన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సమగ్ర కుటుంబ సర్వే కి సహకరించాలి

### రావినూతల గ్రామ శాఖ అధ్యక్షులు వట్టి కొండ రామకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభ మైంది. క్షేత్రస్థాయిలో సర్వేను. తొలుత కుటుంబాల గుర్తింపు పూర్తయింది.నేటి నుంచి (నవంబ ర్ 9) 75 ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరిస్తారు. కుటుంబాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాలను నమోదు చేస్తారు. ప్రధాన ప్రశ్నలు 56, ఉపప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి మొబైల్ నంబరు సేకరిస్తారు. కులంతో పాటు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుంటారు.అధికారులు ఏయే వివరాలను సేకరిస్తారంటే? :కుటుంబ సభ్యుల వారీగా విద్య, చదివిన మాధ్యమం, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం తెలుసుకుంటారు. కుటుంబానికి ఉన్న భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తుల వివరాలు సేకరిస్తారు. ఇప్పటి వరకు విద్య, ఉద్యోగాల్లో పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు గత ఐదేళ్లుగా పొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, తీసుకున్న రుణాలు, వాటిని దేని కోసం ఉపయోగించారన్న అంశాలు సైతం అడుగుతారు. విదేశాలు లేదా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారా అనే అంశాలపై కూడా అధ్యయనం జరగనుంది. సొంత ఇళ్లా? అద్దెకు ఉంటున్నారా? ఇంట్లో ఫ్రిజ్, కారు, ద్విచక్రవాహనం, కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ వంటివి ఉన్నాయా అనే వివరాలు అడిగి ఫారంలో నింపుతారు. దీనికి సంబంధించి ఆధార్, రేషన్‌కార్డు, భూసంబంధ వివరాలను ప్రజలు దగ్గర ఉంచుకోవాలని వారు సూచిస్తున్నారు.

### సేకరించిన డేటాతో ప్రయోజనాలెన్నో :

ప్రజల నుంచి సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచాలని ఎన్యుమరేటర్లకు ప్రభుత్వం స్పష్టం చేసింది. వివరాలన్నీ ప్రతిరోజూ సాయంత్రం 6%బ% గంటలకు ప్రణాళిక శాఖకు పంపిస్తారు. ఈ నెలాఖరు వరకు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు, రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేసేలా ఈ డేటాను వినియోగించుకో నున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అదేవిధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎంత ఉండాలో ఈ డేటా ఆధారంగానే ఖరారు చేయనున్నారు.గ్రామంలోని ప్రతీ ఒక్కరు సమగ్ర కుటుంబ సర్వే కి సహకరించాలని రావినూతల గ్రామ శాఖ అధ్యక్షులు వట్టి కొండ రామకృష్ణ, తెలిపారు.

## కుటుంబ సర్వేకి సహకరించాలి

### బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభ మైంది. క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సిబ్బంది కి మార్గనిర్దేశం చేస్తున్నారు.మండల వ్యాప్తంగా 110 మంది సిబ్బందితో సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొంటున్నారు. తొలుత కుటుంబాల గుర్తింపు పూర్తయింది.నేటి నుంచి (నవంబర్ 9) 75 ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరిస్తారు. కుటుంబా ల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాలను నమోదు చేస్తారు. ప్రధాన ప్రశ్నలు 56, ఉపప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి మొబైల్ నంబరు సేకరిస్తారు. కులంతో పాటు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుంటారు.అధికారులు ఏయే వివరాలను సేకరిస్తారంటే? :కుటుంబ సభ్యుల వారీగా విద్య, చదివిన మాధ్యమం, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం తెలుసుకుంటారు. కుటుంబానికి ఉన్న భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తుల వివరాలు సేకరిస్తారు. ఇప్పటి వరకు విద్య, ఉద్యోగాల్లో పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు గత ఐదేళ్లుగా పొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, తీసుకున్న రుణాలు, వాటిని దేని కోసం ఉపయోగించారన్న అంశాలు సైతం అడుగుతారు. విదేశాలు లేదా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారా అనే అంశాలపై కూడా అధ్యయనం జరగనుంది. సొంత ఇళ్లా? అద్దెకు ఉంటున్నారా? ఇంట్లో ఫ్రిజ్, కారు, ద్విచక్రవాహనం, కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ వంటివి ఉన్నాయా అనే వివరాలు అడిగి ఫారంలో నింపుతారు. దీనికి సంబంధించి ఆధార్, రేషన్‌కార్డు, భూసంబంధ వివరాలను ప్రజలు దగ్గర ఉంచుకోవాలని వారు సూచిస్తున్నారు.

### సేకరించిన డేటాతో ప్రయోజనాలెన్నో :

ప్రజల నుంచి సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచాలని ఎన్యుమరేటర్లకు ప్రభుత్వం స్పష్టం చేసింది. వివరాలన్నీ ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ప్రణాళిక శాఖకు పంపిస్తారు. ఈ నెలాఖరు వరకు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు, రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేసేలా ఈ డేటాను వినియోగించుకోనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అదేవిధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎంత ఉండాలో ఈ డేటా ఆధారంగానే ఖరారు చేయనున్నారు.గ్రామంలోని ప్రతీ ఒక్కరు సమగ్ర కుటుంబ సర్వే కి సహకరించాలని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, తెలిపారు.

# సాగర్‌లో మళ్లీ ఫైట్?



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ జలవివాదం మొదలైంది. వాస్తవంగా ఈ సంఘటన శుక్రవారం మధ్యాహ్నం జరుగగా నాగార్జునసాగర్ డ్యాం అధికారులు ఇది సున్నితమైన విషయంగా భావించి ఉన్నతాధికారులకు ఇచ్చిన సమాచారాన్ని బయటికి రా కుండా జాగ్రత్త పడ్డారు. ఆలస్యంగా అందిన సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది శుక్రవారం కుడి కాలువపై ఏ ర్పాటు చేసిన వాటర్ గేజ్ వద్ద వాటర్ రీడింగ్ తీసుకోకుండా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఇ రిగేషన్ శాఖ అధికారులు అడ్డుపడ్డారని తెలుస్తోంది. ఈ దశలో రెండు రాష్ట్రాలకు చెందిన ఇరిగేషన్ శాఖకు చెందిన సిబ్బంది మధ్య వాగ్వాదం జరిగి, చివరకు ఒకరినొకరు తోసుకోవడం వరకు వ్యవహారం వెళ్ళింది. ఈ దశ లో ఆంధ్ర ప్రాంత ఇరిగేషన్ శాఖ అధికారు లు కుడి కాలువకు సంబంధించిన నీటి విడుదల లెక్కలు చెప్పాలని, రీడింగులు తీయవద్దని%ా% మీరు ఎవరికైనా చెప్పుకోండని%ా% బెదిరింపు ధోరణితో వ్యవహరించారని తెలంగాణ ప్రాంత ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారు లు, కిందిస్థాయి సిబ్బంది పేర్కొంటున్నారు. జరిగిన విషయాన్నంతటినీ తెలంగాణ అధికారులు అదే రోజు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు, కృష్ణా రివర్ మేనేజ్‌మెట్ బోర్డ్ అధికారులుకు తెలియజేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా కెఆర్ఎంబి అధికారులు కలుగజేసుకోవాలని, డ్యాంపై కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.


## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు సోనియాకు ఏటీఎంలు

(మొదటి పేజీ తరువాయి)..

కాంగ్రెస్ పార్టీ కుట్రను భగ్నం చేశారని, మహారాష్ట్ర ప్రజలు కూడా ఐక్యంగా ఉండి కాంగ్రెస్ కుట్రలను ఛేదించాలని ప్రధాని పిలుపునిచ్చారు. "కాంగ్రెస్ కులాల మధ్య చిచ్చుపెడుతోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని మహావికాస్ అఘాడీ కూటమి అవినీతి, కుంభకోణాలకు పరాకాష్ఠ. ఆ కూటమి నేతలు లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారు" అని నిప్పులుచెరిగారు. నాందేడ్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, దళితులు, ఆదివాసీలు ఐక్యంగా ఉండడంతో కాంగ్రెస్ పునాదులు కదిలిపోతున్నాయన్నారు. "కాంగ్రెస్‌నేతలు ఇటీవల 'రెడ్ బుక్' చూపుతున్నారు. దీనికి 'భారత రాజ్యాంగం' అని పేరు పెట్టారు. కానీ, లోపలన్నీ ఖాళీ పేజీలే. ఆ పార్టీ నేతల దురదృష్ట, దౌర్భాగ్యకర రాజకీయాలతో దేశం దిగ్భ్రాంతికి గురవుతోంది" అని మోదీ అన్నారు.

## కాషాయదళం పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)..



విఫలమైన ఆయన ఆయా రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికల ప్రచార సభలో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను అమలు చేస్తామని దొంగహామీలను గుప్పిస్తున్నాడని కిషన్ రెడ్డి అవహేళన చేశారు .అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు రుణమాఫీ చేస్తానని నమ్మబల్కటంతో లక్షాధి మంది రైతులు తీసుకున్న రైతు రుణాల వాయిదాలు కట్టకుండా డిపార్టరుగా మిగిలిపోయారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. భవిష్యత్తులో డిఫాల్ట ర్ అయిన రైతులకు రుణాలురావని మంత్రి కిషన్ రెడ్డి వివరించారు. ఈబాధ్యత వారి నాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని కిషన్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర యంత్రాంగం ప్రతి గ్రామంలో రైతుల ధాన్యాలను కొనుగోలు చేసేందుకు మూడు రోజుల కార్యక్రమం చేపట్టేందుకు నిర్ణయించామని తెలిపారు. ధాన్యం కేంద్రాల వద్ద బిజెపి కేడర్ బోరుబాట పట్టేందుకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేశామని కిషన్ రెడ్డి వివరించారు. అంతేగాక మూసి పారివాహక ప్రాంతాలలోని రైతుల ఇండ్లలో బిజెపి నాయకులు ఒక రోజు నిద్ర పోవాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు వివరించారు. డిసెంబర్ నెలలో రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల అమలుతోపాటు పాటు వివిధ వర్గాల ప్రజలకు విద్యార్థులకు ఇచ్చిన ఇతర గ్యారెంటీలను అమలు చేయాలంటూ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బిజెపి నాయకత్వం ఉద్యమించేందుకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. అంతేగాక కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చేంతవరకు వరుస నిరసనల కార్యక్రమాలతో ప్రభుత్వానికి ఉక్కిరి బిక్కిరి చేయనున్నామని ఆయన హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చేందుకు ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఈ ఒక్క హామీని అమలు చేయకుండా ఆయన ఇతర రాష్ట్రాలలో ప్రచారం చేస్తు తెలంగాణలో ఎన్నికల సందర్భంగా తామిచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తున్నామని అక్కడి ప్రజలు కూడా నమ్మ పలుకుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేపట్టిన పోరుబాటలో ఆయన వెంట భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బుర నర్సయ్య గౌడ్, గూడూరు నారాయణరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జగన్మోహన్ రెడ్డి, ఇతర యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ నాయకులతోపాటు పోచంపల్లి మండల పార్టీ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలపై మోదీవన్నీ అబద్ధాలే

(మొదటి పేజీ తరువాయి)..

మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఐదు గ్యారెంటీలు కూడా అమలు చేసేవి కాదని బీజేపీ ఉధృతంగా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో దీన్ని తిప్పికొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుక్కు రంగంలోకి దిగారు. ముగ్గురూ ముంబైలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలనూ క్రమ పద్ధతిలో అమలు చేస్తూ వస్తున్నామని, ఆ వివరాలను మహారాష్ట్ర ప్రజల ముందు ఉంచడం తన బాధ్యతగా భావించి ఇక్కడికి వచ్చానని చెప్పారు. "కులగణనను రాహుల్‌గాంధీ ఎక్స్‌రేతో పోల్చారు. ఆ ఎక్స్‌రేను నేను మెగా ఫ్యామిలీ హెల్త్ చెకప్ వరకూ విస్తరించాలని అనుకుంటున్నాను" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో శుక్రవారం మొదలు పెట్టిన కులగణనను నెల రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. 4 కోట్ల మంది ప్రజల సమగ్ర వివరాలను సేకరించి, ఇదే రీతిన కులగణన చేపట్టాలని ప్రధాని మోదీకి సవాల్ చేస్తామన్నారు. 2025 జనవరి నుంచి దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగనణ కార్యక్రమంలో కులగణననూ చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీర్మానం కూడా చేశామన్నారు.

## డిసెంబర్ 9లోపు రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)..



విషయంలో మిల్లర్లతో సిఎం సమావేశం నిర్వహించారని, రైతులు పండించే పంటకు ప్రభుత్వం 3 వేల కోట్ల రూపాయలతో పంటల బీమా ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. ఎన్నికష్టాలు వచ్చినా రైతులను ఆదుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేస్తామని అన్నారు. నేతన్నల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రిఫ్ట్ కింద 100 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. చేనేతల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి పెండింగ్ నిధులను సత్వరం మంజూరు చేస్తామని అన్నారు. రద్దయిన ఆప్కోను పునరుద్ధరించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చేనేత సంఘాలలో పేరుకుపోయిన వస్త్రాలను వెంటనే కొనుగోలు చేయాలని జౌళి శాఖ అధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు. గత ప్రభుత్వంలో కేంద్రం నుండి వచ్చే వివిధ పథకాలను అమలు చేయకపోవడంతో సహకార సంఘాలు కోట్లాది రూపాయలు నష్టపోయాయన్నారు. చేనేత ద్వారా రాష్ట్రంలో ఆడబిడ్డకు నాణ్యమైన స్త్రీ శక్తి చీరలను పంపిణీ చేస్తామని తెలిపారు. సొంత నిధులతో నూతన హంగులతో పిఏసిఎస్ భవనం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కొనియాడారు. భవనానికి అవసరమైన సిసిరోడ్డు , గోదాం తదితర సౌకర్యాల ఏర్పాటుకు ఎంఎల్ఎ నిధుల ద్వారా వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.